ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 12.04.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజస్థాన్ లోక్‌సభ ఎన్నికల తొలి దశ ప్రచారంలో భాగంగా బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బార్మర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తారు.
2. దేశంలో వివిధ మతాల వారి మధ్య వివక్ష లేదనీ రక్షణ మంత్రి , బిజెపి సీనియర్ నేత రాజ్ నాధ్ సింగ్ అన్నారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన సమావేశం ప్రస్తుత వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సమీక్షించింది.
4. ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ముంబైలోని వాంఖేడ్ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ ఏడు వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును ఓడించింది.

--------

## PM-RAJASTHAN CAMPAIGN (FOR MORN 12.04.2024)

రాజస్థాన్ లోక్‌సభ ఎన్నికల తొలి దశ ప్రచారంలో భాగంగా బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బార్మర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తారు. కేంద్ర సహాయ మంత్రి, బార్మెర్ బిజెపి అభ్యర్థి – కైలాష్ చౌదరికి మద్దతుగా బార్మర్‌లోని ఆదర్శ్ స్టేడియంలో మోదీ ఈ విజయ శంఖనాద్ బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత, సాయంత్రం దౌసాలో మోడీ రోడ్ షోలో పాల్గొంటారు. మోదీతో పాటు బీజేపీకి చెందిన పలువురు ప్రముఖ ప్రచారకర్తలు వివిధ లోక్‌సభ స్థానాల్లో పార్టీ అభ్యర్థుల తరఫున ఈరోజు ప్రచారంలో పాల్గొంటారని మా ఆకాశవాణి ప్రతినిధి తెలియచేశారు. ఈరోజు బీజేపీ సీనియర్ నేత, ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సూరత్‌గఢ్,

హనుమాన్‌గఢ్‌లో, జైపూర్‌లో వినయ్ సహస్త్రబుద్ధే, సిరోహిలో విజయ్ రహత్కర్, బడి సద్రీలో రాష్ట్ర అధ్యక్షుడు సీపీ జోషి పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా ప్రచారం చేస్తారు. కాంగ్రెస్ తరపున, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ దోటసార అల్వార్ , దౌసాలో పార్టీ అభ్యర్థుల తరఫున బహిరంగ సభలు నిర్వహిస్తారు. మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ కూడా వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల కోసం ప్రచారం చేయనున్నారు.

- ఎస్ ఎస్ డి

**JAIPUR-PM KARAULI**

గడచిన పదేళ్లలో కాంగ్రెస్ వదిలేసిన సమస్యలకు బీజేపీ పరిష్కారాలు తీసుకొచ్చిందని బిజెపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న రాజస్థాన్‌లోని కరౌలీలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ పాల్గొన్నారు. ప్రస్తుతం లోక్ సభకు జరుగుతున్న ఎన్నికలను వికసిత్ భారత్ ప్రచారానికి కొత్త శక్తిని అందించే ఎన్నికలుగా మోదీ పేర్కొన్నారు.దశాబ్దాలుగా కాంగ్రెస్ గరీబీ హఠావో నినాదం ఇచ్చిందని, అయితే ఎన్‌డీఏ ప్రభుత్వం 25 కోట్ల మంది భారతీయులను పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చిందని అన్నారు. కాంగ్రెస్ రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేసిందని, అయితే బీజేపీ ప్రభుత్వం రైతులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందన్నారు. నేడు 10 కోట్ల మంది రైతులు కిసాన్ సమ్మాన్ నిధిని అందుకుంటున్నారని నరేంద్రమోదీ చెప్పారు. రాజస్థాన్‌లోని కరౌలి-ధోల్‌పూర్ లోక్ సభ నియోజకవర్గానికి ఈ నెల 19వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

- ఎస్ ఎస్ డి

**MP-RAJNATH**

దేశంలో వివిధ మతాల వారి మధ్య వివక్ష లేదనీ రక్షణ మంత్రి , బిజెపి సీనియర్ నేత రాజ్ నాథ్ సింగ్ అన్నారు. మధ్యప్రదేశ్ లో మహుగంజ్ రేవా లోని దేవ్ తలాబ్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన పార్టీ బహింగ సభలో మాట్లాడుతూ అన్ని వర్గాలను కలుపుకుని

ముందుకు వెళతామని చెప్పారు. రాష్ట్రంలోని అభివృద్ధి గురించి రక్షణశాఖ మంత్రి మాట్లాడుతూ – రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అభివృద్ధికి రాష్ట్రం చోదకశక్తిగా ఉంటుందని చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకువచ్చిందని చెప్పారు. ఆర్ధికవ్యవస్థ గురించి ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మన దేశం ఈనాడు 5వ స్థానానికి ఎదిగిందని అన్నారు.

- ఎన్ ఎస్ డి

## PM – HEATWAVE

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన సమావేశం – ప్రస్తుత వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సమీక్షించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ వరకు ఉష్ణోగ్రతలను అంచనా వేసి, రానున్న కాలంలో వాతావరణానికి సంబంధించిన అంచనాలు, దేశంలోని చాలా ప్రాంతాలలో, ముఖ్యంగా మధ్య భారత్, పశ్చిమ ప్రాంతాలలో సాధారణ గరిష్ట ఉష్ణోగ్రతల గురించి ఈ సమావేశంలో అధికారులు మోదీకి వివరించారు. ఈ వేసవిలో వాడాల్సిన మందులు, ఐస్ ప్యాక్‌లు, ORS, త్రాగునీటి విషయంలో కూడా ఆరోగ్య రంగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సమీక్షించారు. టెలివిజన్, రేడియో , సోషల్ మీడియా వంటి అన్ని వేదికల ద్వారా ప్రాంతీయ భాషలలో ప్రజలకు అవగాహన కలిగించాలని కూడా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లోని అన్ని ప్రభుత్వ శాఖలు, వివిధ మంత్రిత్వ శాఖలు దీనిపై సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రుల్లో తగిన సన్నద్ధతతో పాటు అవగాహన కల్పించాలని కూడా మోదీ చెప్పారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి, హోం కార్యదర్శి, భారత వాతావరణ శాఖ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

- ఎన్ ఎస్ డి

## CENTRE PULSES

పప్పు దాన్యాలను, ధరలను కట్టడి చేసి అక్రమ వ్యాపారాలను అడ్డుకునేందుకు వాటి నిల్వల

వివరాలను ఎప్పటికప్పుడు ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఇందుకు సంబంధించి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే న్యూ ఢిల్లీలో ఈ శాఖ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఇతర అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సరుకు అక్రమ నిల్వ, అధిక ధరల అమ్మకాలను నిరోధించేందుకు తగిన చర్యల అవసరాన్ని నొక్కి చెప్పారు. తమ వద్ద ఉన్న పప్పు ధాన్యాల నిల్వలకు సంబంధించి తప్పు సమాచారం అందించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మినప, సెనగ, పెసర, ఎర్ర పప్పులే కాక దిగుమతి చేసుకునే పచ్చి బఠానీ నిల్వలను కూడా గమనించాలని చెప్పారు.

**NSD**

ఐపీఎల్-క్రికెట్

ఐపీఎల్ క్రికెట్‌లో టోర్నమెంట్ లో భాగంగా ముంబైలోని వాంఖడే స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ ఏడు వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఓడించింది. 197 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 15.3 ఓవర్లలోనే మూడు వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ 19 బంతుల్లోనే 52 పరుగులు, ఇషాన్ కిషన్ 38 బంతుల్లో 69 పరుగులు చేసి ముంబైని గెలిపించారు. తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. ఆ జట్టు కెప్టెన్ డు ప్లెసిస్ 61 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, రజత్ పాటిదార్ 50, దినేష్ కార్తీక్ 53 పరుగులు చేశారు. ముంబై ఇండియన్స్ తరఫున జస్ ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లు తీయగా, గెరాల్డ్ కోయెట్జీ, ఆకాష్ మధ్వల్, శ్రేయస్ గోపాల్ తలో వికెట్ తీశారు. బుమ్రా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యారు. ఈ మ్యాచ్ తర్వాత ముంబై ఇండియన్స్ రెండు విజయాలు, మూడు ఓటములతో నాలుగు పాయింట్లతో ఏడో స్థానంలో ఉంది. RCB జట్టు ఒక విజయం, ఐదు ఓటములతో రెండు పాయింట్లతో తొమ్మిదో స్థానంలో  నిలిచింది.ఈ రోజు రాత్రి ఏడున్నర గంటల నుంచి లక్నో లోని అటల్

బిహారీ వాజ్‌పేయి ఏకనా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో  ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది.

- ఎన్ ఎస్ డి

ఇండియన్ సూపర్ లీగ్

ఇండియన్ సూపర్ లీగ్  ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో భాగంగా నిన్న రాత్రి బెంగళూరులో జరిగిన మ్యాచ్ లో  మోహన్ బగాన్ సూపర్ జెయింట్ జట్టు  4-0తో బెంగళూరు ఎఫ్‌సీని ఓడించింది. ఈ విజయంతో మోహన్ బగాన్ జట్టు 21 మ్యాచుల్లో 45 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ముంబై సిటీ ఎఫ్‌సీ 47 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

- ఎన్ ఎస్ డి

**NT. IPL CRICKET**

In IPL Cricket, Mumbai Indians defeated Royal Challengers Bengaluru by seven wickets to get their second win in the Indian Premier League 2024 at the Wankhede Stadium in Mumbai tonight. Chasing a target of 197 runs, Mumbai Indians made 199 runs for the loss of three wickets, in 15.3 overs with the help of quickfire by Suryakumar Yadav who made 52 in 19 balls. Ishan Kishan also made 69. After this win, Mumbai Indians is in seventh spot with two wins and three losses. They have four points. RCB is at ninth spot, with a win and five losses, giving them just two points. Earlier, Mumbai Indians won the toss and opt to bowl. Batting first, Royal Challengers Bengaluru scored 196 for the loss of eight wickets in the stipulated 20 overs. For Royal Challengers Bengaluru, Skipper Du Plessis with 61 was the top scorer while Rajat Patidar made 50 and Dinesh Karthik made 53. For Mumbai Indians, Jasprit Bumrah scalped five wickets while Gerald Coetzee, Akash Madhwal and Shreyas Gopal took one wicket each. Jasprit Bumrah was adjudged Player of the Match. For Royal Challengers Bengaluru, Akash Deep, Vijaykumar Vyshak and Will Jacks took one wicket each. Tomorrow, Lucknow Super Giants will take on Delhi Capitals at Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium, Lucknow. The match will start at 7.30 PM, IST.

**<><><> VARIOUS SOURCES/2352HRS**

**PM - HEATWAVE**

Prime Minister Narendra Modi today chaired a meeting to review preparedness for the ensuing heat wave season. During the meeting, he was briefed about the temperature outlook for the period from April to June this year including the forecasts for the upcoming hot weather season, the likelihood of above normal maximum temperatures over most parts of the country, especially over Central India and western peninsular India. The preparedness in the health sector was also reviewed in terms of essential medicines, intravenous fluids, ice packs, ORS and drinking water. The timely dissemination of essential awareness material especially in regional languages through all platforms such as television, radio and social media was stressed upon.

During the meeting, Prime Minister Modi stressed upon the whole of Government approach. He said that all arms of the government at Central, State and District levels and various Ministries need to work on this in synergy. Mr Modi also stressed upon awareness creation along with adequate preparation in hospitals. He also highlighted the need for quick detection and putting out forest fires.

The Principal Secretary to the Prime Minister, Home Secretary, officials from the Indian Meteorological Department and the National Disaster Management Authority participated in the meeting.

<><>DIPENDRA/2217HRS

**JAIPUR-PM KARAULI**

Senior BJP leader and Prime Minister Narendra Modi said the Lok Sabha election of 2024 is to provide new energy to the Viksit Bharat campaign at a rally in Rajasthan's Karauli today. He said that in the last 10 years, the BJP brought solutions to those problems on which the Congress had given up. He stated that Congress gave the slogan of 'Gareebi Hatao' for decades but the NDA government brought 25 crore Indians out of poverty. Congress left farmers on their own but the BJP government is working to make farmers prosperous, he added. Today 10 crore farmers are receiving Kisan Samman Nidhi and it is the first time that any government has been concerned for cattle too, said the Mr. Modi. Prime Minister Modi said that he has dedicated his life to fulfill the resolution of developed India by working 24*7 for 2047.

He gave a harsh reply to Congress president Mallikarjun Kharge's remarks at a public rally in Jaipur where he questioned attempts to draw a connection between Rajasthan and the scrapping of Article 370 which accorded special status to Jammu and Kashmir. Modi asked Congress leaders to visit the families in Rajasthan. He said the martyr village's soil will speak about the Rajasthan and Kashmir connection.

Speaking on paper leak scams, he said that the Congress government had been searching for loot instances even from youth jobs and prepared a paper leak factory in Rajasthan. He said that the BJP government is taking strict action against paper leak gangs. He also attacked Congress for its delayed stand on the Eastern Rajasthan Canal Project (ERCP). He said that the Central government started the Jal Jeevan mission to resolve the water crisis while the former Congress government made embezzlement in this project too. Voting for the Karauli-Dholpur constituency of Rajasthan will be held in the first of seven phases of the Lok Sabha polls 2024 on the 19th of April.

**<>Jitendra Dwivedi /Jaipur/MAIL/1940 HRS.**

**INDIAN SUPER LEAGUE**

In Football, Mohun Bagan Super Giant (MBSG) defeated Bengaluru FC 4-0 in the Indian Super League in Bengaluru today. With 45 points from 21 games, the Mariners are trailing the top-placed Mumbai City FC (47) by two points.The Islanders and the Mariners clash on Monday at the Salt Lake Stadium, with the former hoping to retain their crown in this exciting last mile finish of the 10th season of the ISL.
NET/0146HRS

**PM-RAJASTHAN CAMPAIGN (FOR MORN 12.04.2024)**

BJP and Congress have put in full might in the election for the first phase of Lok Sabha elections in Rajasthan. Senior BJP leader and Prime Minister Narendra Modi will address a public meeting in Barmer today. Mr. Modi will hold this Vijay Shankhnad public meeting at the Adarsh Stadium in Barmer in support of Union Minister of state and BJP candidate from Barmer Kailash Choudhary. After this, Mr. Modi will lead a road show in Dausa in the evening. Our correspondent reports that apart from Mr. Modi, many other star campaigners of BJP will campaign for party candidates in various Lok Sabha seats today.

**(V/C-JITENDRA DWIVEDI)**

***Now, just a few days are left for the campaign of the first phase of Lok Sabha elections, hence Congress and BJP are leaving no stone unturned in the campaign. Today, senior BJP leader and Chief Minister Bhajanlal Sharma will campaign in Suratgarh and Hanumangarh, Vinay Sahastrabuddhe in Jaipur, Vijay Rahatkar in Sirohi and State President CP Joshi in Badi Sadri in favor of party candidates. Apart from tham, many other star campaigners will***

***participate in campaign programs at various places. On behalf of Congress, State President Govind Dotasara will hold public meetings for party candidates in Alwar and Dausa today. Former Chief Minister Ashok Gehlot and former Deputy Chief Minister Sachin Pilot will also campaign for Congress candidates at various places. RLP Chief Hanuman Beniwal will also conduct public meetings in his constituency Nagaur. -Jitendra Dwivedi,Akashwani News, Jaipur.***

**<><><>JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0504HRS.**

**MP-RAJNATH**

Senior BJP leader Rajnath Singh today said that we do not discriminate between Hindus, Muslims, Sikhs, and Christians. Addressing BJP's public meeting in Deotalab Assembly Constituency of Mauganj Rewa, he said, we take everyone along.

Referring to the development in Madhya Pradesh, he said that Madhya Pradesh is no longer a sick State, it has become an engine of growth. While mentioning the public welfare schemes of the Central Government, he said that it would take hours to count the schemes brought out by the NDA Government. He said, earlier, India was at the 11th position in the world in terms of economy, today it is at the 5th position. Mr. Singh added that by the end of 2024, India will be among the top three countries.

**<>Sanjeev Sharma, Bhopal, MAIL, 1621 HRS.**